క్లుప్తంగా

10 నుంచి క్రికెట్ టోర్నమెంట్

వాల్మీకిపురం : మండలంలోని గండబోయనపల్లిలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంటులో ప్రతిభ చూపిన వారికి మొదటి బహుమతి రూ.25వేలు, రెండవ బహుమతి రూ.15వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9854999977ను సంప్రదించాలని కోరారు.

నేడు సచివాలయ భవనాలు ప్రారంభం

వాల్మీకిపురం : మండలంలోని చింతపర్తి, చారావాండ్లపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లను ఆదివారం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సీళ్లభాస్కర్ తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

నేరాల అదుపునకు కృషి చేయాలి



సూచనలిస్తున్న డీఎస్పీ కేశప్ప

తంబళ్లపల్లె : మండలంలో నేరాలను పూర్తిగా అరికటేందుకు కృషి చేయాలని మదనపల్లె డీఎస్పీ కేశప్ప ఎస్ఐ లోకేష్‌రెడ్డిని ఆదేశించారు. శనివారం తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. నేరాల గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలతో మమేకమై మహిళా పోలీసుల సహకారంతో ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, నాటుసారా తయారీ, అమ్మకాలు, పేకాట, బెట్టింగ్, కోడిపందెలు వంటి కార్యక్రమాలు జరుగుతున్న సమాచారం తెలుసుకున్న వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

జూదరుల అరెస్ట్

బి.కొత్తకోట : స్థానిక ఓ థియేటర్ సమీపంలో పేకాట ఆడుతున్న ఏడుగురిని శనివారం అరెస్ట్ చేసినట్టు ఎస్‌హెచ్‌ఓ ప్రశాంత్ తెలిపారు. వీరి నుంచి రూ.34,500 నగదు, 52 పేకలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. అలాగే వీరిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.

మద్యం బాటిళ్లు సీజ్

కలకడ : అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లను సీజ్‌చేసి ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. శనివారం మండలంలోని కదిరాయచెర్వు గ్రామం సమీపంలోని ముళ్ల పొదల్లో అక్రమంగా మద్యం బాటిళ్లు దాచిపెట్టినట్లు అందిన రహస్య సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడిలో కదిరాయచెర్వు గ్రామానికి చెందిన జక్కల సుధాకర వద్ద అక్రమంగా 17 క్వార్టర్ బాటిళ్ల విస్కీ ఉన్నట్లు గుర్తించి అరెస్ట్ చేశామని తెలిపారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

పీలేరు రూరల్ : సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని దొడ్డిపల్లె పంచాయతీ శివరామపురం మొరవపల్లెలో ఐదు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్‌ను యూటీఎఫ్ నాయకులు శనివారం ప్రారంభించారు. యూటీఎఫ్ నాయకులు రాధాకృష్ణ, శివారెడ్డి, అక్రంబాషా మాట్లాడుతూ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ. 15,116, రెండో బహుమతి రూ. 7,116 ఉంటుందని తెలిపారు.

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎంపిక



రక్తదానం చేస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

మదనపల్లె సిటీ : వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం స్థానిక ఆర్యవైశ్య హాస్టల్‌లో శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షులుగా ఎ.శ్రీనాథ్, కార్యదర్శిగా అమరనాథ్, కోశాధికారిగా పి.లక్ష్మీదీపక్, లీగల్ అడ్వయిజర్‌గా పి.ప్రసాద్‌లు ఎన్నికయ్యారు. వాసవీ వనిత క్లబ్ అధ్యక్షురాలిగా ఎ.జ్యోతి, కార్యదర్శిగా బి.జయశ్రీ, కోశాధికారిగా భానురేఖ, ఉపాధ్యక్షులుగా గిరిజ, శ్వేత, వరలక్ష్మి, జీ.వీ. మాధురి ఎన్నికయ్యారు.

రక్తదాన శిబిరం:

వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం పురస్కరించుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు రక్తదానం చేశారు.

మెరుగైన సేవలకే ఆయుష్మాన్‌భవ

తంబళ్లపల్లె : గ్రామీణ ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకే ప్రభుత్వం ఆయుష్మాన్‌భవ వైద్యమేళ కార్యక్రమాన్ని ప్రతివారం నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య తెలిపారు. శనివారం స్థానిక వైద్య విధానపరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయుష్మాన్‌భవ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు అమరసింహారాజు, తేజస్వినిలు రోగులకు పలు పరీక్షలతో వైద్య చికిత్స చేసి మందులు అందజేశారు.

పేదల పెన్నిధి జగనన్నకు అండగా నిలుద్దాం

- ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుంది
- నిమ్మనపల్లెలో వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ
- ఎమ్మెల్యే నవాజ్‌బాషా



వైఎస్సార్ పెన్షన్ పెంపు మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా



పెన్షన్ కానుకను అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కౌన్సిలర్లు

నిమ్మనపల్లె : పేదల పెన్నిధి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా కోరారు. శనివారం స్థానిక సచివాలయం వద్ద వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. నూతనంగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆ నాడు ప్రజాసంకల్పయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసి వారి అవసరాలను తీర్చడానికి ఎన్నికల మేనిఫెస్టోలో నవరత్నాల హామీలను పొందుపరిచి వాగ్దానం చేశారన్నారు. రూ.2వేల నుంచి రూ.3 వేలకు పింఛన్ పెంచి ముఖ్యమంత్రి మాట నిలుపుకున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమ పథకాలు ఏనాడు ఆగలేదన్నారు. వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రతి సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా వారి ఇంటికే అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా సంక్షేమ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే జన్మభూమి కమిటీలు సిఫారసు చేస్తేనే వచ్చేవని గుర్తుచేశారు. మండలంలో 5,241 మంది పెన్షన్‌దారులకు రూ.1కోటి 57లక్షల 21వేల 5వందల నగదును పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి నుంచి నూతనంగా 77మందికి వివిధ రకాల పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నరసింహులు, సింగిల్‌విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కే.సదాశివరెడ్డి, నాయకులు ఆర్‌ఐ.రమణారెడ్డి, రామమోహన్‌రెడ్డి, నూర్‌మొహిద్దీన్‌ఖాన్, నరేంద్రరెడ్డి, ఎంపీడీఓ శేషగిరిరావు, డాక్టర్.రమేష్‌బాబు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న జగనన్న

రామసముద్రం : ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రూ.3 వేలకు పెన్షన్లు పెంచి వృద్ధులు, వికలాంగులు, వితంతువులను కొడుకులాగా ఆదుకున్నారని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శనివారం స్థానిక శ్రీలక్ష్మీజనార్ధనస్వామి ఆలయ ఆవరణంలో వైఎస్సార్ పెన్షన్ పెంపు ఉత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను పెన్షన్‌దారులకు పంపిణీ చేశారు. ఎంపీపీ కుసుమ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 6543 పెన్షన్లు గతంలో వచ్చేవని, ప్రస్తుతం కొత్తగా మంజూరైన 136 పెన్షన్లతో 6648 పెన్షన్లను అందజేయడం జరుగుతుందన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ ఇవ్వలేదని, అది జగనన్నకే సాధ్యమైందన్నారు. మళ్లీ మీ చల్లని ఆశీస్సులు జగనన్నపై ఉంచి మళ్లీ సీఎంను చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీలు రమణారెడ్డి, గంగాధర్‌నాయుడు, మండల కన్వీనర్ నందకిషోర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, మదనపల్లి మార్కెట్‌యార్డు చైర్మన్ తట్టి శ్రీనివాసులు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కొండూరు కృష్ణారెడ్డి, నాయకులు భాస్కర్‌గౌడు, గెవన్న, రాధారెడ్డి, ప్రకాష్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బాలాజి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆశాజ్యోతి సీఎం జగన్

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల ఆశాజ్యోతి అని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. పట్టణంలోని 23, 28వవార్డులకు సంబంధించి సొసైటీకాలనీ-1,2 వార్డు సచివాలయాల పరిధిలో శనివారం జరిగిన పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ... 2019 ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం జగనన్న దశలవారీగా పింఛన్ పెంపు చేపట్టి ఇప్పుడు రూ.3వేలు పెన్షన్ చేశారన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపించారన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గిరిజ, ప్రసాద్‌బాబు, ఎస్.రజని, ముబీనా, వైఎస్సార్ సీపీ వాణిజ్యవిభాగం అధికార ప్రతినిధి గార్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు విద్య, ఉపాధిలో ఉత్తమ అవకాశాలు

కలకడ : ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉత్తమ అవకాశాలు ఉన్నాయి. మంచి ఫలితాలు సాధించినప్పుడే ఉన్నతశిఖరాలు అధిరోహించడం సాధ్యమని కళ్యాణ్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినిలు-35 మందికి, ఇంటర్ మీడియట్ విద్యార్థినులు 32మందికి పరీక్ష సామగ్రిని వితరణ చేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిల్క్ షోరూం ప్రారంభం



షోరూంను ప్రారంభిస్తున్న నిర్వాహకులు ఉప్పు రామచంద్ర

మదనపల్లె సిటీ : స్థానిక నీరుగట్టువారిపల్లెలో శనివారం రాధాకృష్ణ సిల్క్ షోరూంను నిర్వాహకులు ఉప్పు రామచంద్ర ప్రారంభించారు. పెళ్లి పట్టు చీరల ప్రత్యేకతని తెలిపారు. దీంతో పాటు శారీస్, మెన్స్, కిడ్స్ రెడీమేడ్స్ డ్రెసెస్, డ్రెస్ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయన్నారు. నాణ్యమైన,తక్కువ ధరలకు అమ్ముతున్నట్లు పేర్కొన్నారు. ప్రతి రూ.2000 వస్త్రాల కొనుగోలుపై 2 గ్రా. వెండి నాణెము ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గంగాధర్, శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోండి

– మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి



ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

పీలేరురూరల్ : ప్రజలు ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జి.వి. శ్రీనాథరెడ్డి అన్నారు. శనివారం కడప రోడ్డు మార్గంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో లయన్స్‌క్లబ్ పీలేరు ప్లాటినమ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె, నరాల వైద్య శిబిరం నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన వైదేహి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 200 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్, రిటైర్డ్ ఏఎస్పీ సూర్యనారాయణరెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అభివృద్ధి సలహా మండలి సభ్యులు డాక్టర్ హబీబ్‌బాషా, లయన్స్‌క్లబ్ ప్లాటినమ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం. శ్రీహరిరెడ్డి, ఏకాంతంరెడ్డి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కలకడ : జాతీయ స్థాయి ఆటల పోటీలకు గ్రామీణ స్థాయి నుంచి కోన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంగల్‌రాయుడు శనివారం తెలిపారు. బిఎన్ కండ్రిగ లో జరిగిన జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో అండర్-17విభాగంలో 10వతరగతి విద్యార్థిని పఠాన్ షబీన ఎంపికైనట్లు తెలిపారు.

నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతల

వాల్మీకిపురం : పీలేరు నియోజకవర్గంలోని తాగునీరు, పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి శనివారం జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్‌ను కలసి వినతిపత్రం అందించారు. ఈ సందరర్భంగా కలెక్టర్‌తో ప్రత్యేకంగా సమావేశమై నియోజకవర్గంలో గ్రామ సచివాలయాలు, ఆర్బీకే భవన నిర్మాణ పనులను, విలేజ్ క్లినిక్ భవనాల పనులను పూర్తి చేసినా సంబంధిత గుత్తేదారులకు ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని, తక్షణమే నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణారావును కలసి పీలేరు నియోజకవర్గ పరిధిలోని పోలీసు స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉందని తక్షణమే సిబ్బంది కొరతను తీర్చాలని కోరారు. అలాగే పీలేరులో ట్రాఫిక్ ఎక్కువగా ఉన్నా దృష్ట్యా అక్కడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంజూరు చేయాలన్నారు. వాల్మీకిపురం పోలీస్ సర్కిల్ కార్యాలయానికి సొంత భవనం మంజూరు చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్‌లో దెబ్బతిన్న వాహనాలను మార్చి కొత్త వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, సీనియర్ నాయకులు చింతల ఆనంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే సీఎం ధ్యేయం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

పెద్దతిప్పసముద్రం : ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం. మాట తప్పని నేత చరిత్రలో చిర స్థాయిగా నిలిచి పోతారని ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని కమ్మచెరువు, పట్టెంవాండ్లపల్లి పంచాయతీల్లో గడప, గడపకూ మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, ప్రజా సమస్యలను ఆలకిస్తూ అక్కడికక్కడే వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. పాదయాత్రలో జగనన్న ప్రజలకు ఇచ్చిన హామీల కంటే అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు ఎలాంటి సిఫారసు లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. గత టీడీపీ పాలనలో ఎలాంటి పరిస్థితి నెలకొంది, వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలే బేరీజు వేసుకోవాలని హితబోధ చేశారు. జగనన్నను మళ్ళీ సీఎంగా చేసుకునేందుకు ప్రజలంతా నిండు మనస్సుతో ఆశీర్వదించాలని సూచించారు. మహమూద్, పట్టెరిక శోభా, శివన్న, డ్రిప్ రమణ, గణపతిరెడ్డి, సుబ్బారాం,చెరువు నరసమ్మ, లక్ష్మిదేవి, గొర్ల కాంతమ్మ, సమర, వెంకట సుబ్బారెడ్డి, లక్ష్మీపతి, వెంకటరెడ్డి, అరవింద్, బాబురెడ్డి, కోటి శీనా, గొర్ల శ్రీనివాసులురెడ్డి, ఏపీ మంజు, ఉత్తంరెడ్డి, పాలశీనాతో పాటు అధికారులు, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

కమనీయం..లక్ష్మీనరసింహుడి కల్యాణం



లక్ష్మీనరసింహుడి కల్యాణోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

గుర్రంకొండ : మండలంలోని తరిగొండ గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణోత్సవం శనివారం టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయంలో చలువపందిళ్లు, పచ్చని తోరణాలతో పెళ్లివేదికను అందంగా అలంకరించారు. ముందుగా మూలవర్లకు అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. వేకువజాననుమే స్వామివారికి పాలతో క్షీరాభిషేకం చేశారు. పంచామృతాలకు ప్రత్యేకంగా మూలవర్లకు అభిషేకాలు కావించారు. ముత్యాల తంబ్రాలతో స్వామివారి పెళ్లి వేడుక నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య మేళతాళాలతో శాస్త్రోక్తంగా మాంగల్యధారణ కావించారు. కల్యాణోత్సవం సందర్భంగా స్వామివారి ఎదుట యజ్ఞహోమాలు నిర్వహించారు. రూ.300 చెల్లించి కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు టీటీడీ వారు పట్టువస్త్రాలు, కంకణాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నేడు తొగటవీర క్షత్రియ వనభోజన మహోత్సవం



మాట్లాడుతున్న తొగటవీరక్షత్రియ కమిటీ సభ్యులు

మదనపల్లె : తొగటవీర క్షత్రియ సంఘం, శ్రీ చౌడేశ్వరిదేవి యువజన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగళ్లు విశ్వం కాలేజీ సమీపంలోని మల్లయ్యకొండ శివాలయ ఆవరణలో ఆదివారం నిర్వహిస్తున్న వనభోజన మహోత్సవానికి పెద్దసంఖ్యలో తొగటవీర కులస్థులు హాజరై విజయవంతం చేయాలని అధ్యక్షుడు ఉప్పురామచంద్ర కోరారు. శనివారం సాయంత్రం నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరి దేవి ఆలయంలో వనభోజన మహోత్సవ విజయవంతంపై కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఉప్పు రామచంద్ర, ఉపాధ్యక్షులు ఆర్. నీలకంఠ మాట్లాడుతూ... వనభోజన మహోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం 9 గంటలకు తొగటవీర క్షత్రియ కులస్థులతో చౌడేశ్వరిదేవి ఆలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. తొగటవీర కులస్థుల ఐక్యతను చాటిచెప్పేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ కుటుంబసభ్యులతో కలిసి హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రీరామ్‌చినబాబు, మోడెంసిద్ధప్ప, ఆర్.కే.మోహన్, ప్రభాకర్, లోకేష్, బొమ్మిశెట్టికృష్ణమూర్తి, చౌడేశ్వరిదేవి యువజన సేవాట్రస్ట్ డాక్టర్.వెంకటేష్ నార్నవరం, ఉప్పుశ్రీనివాసులు, కొరమట్ల దీపక్‌కుమార్, బండిపవన్‌కుమార్, రామిశెట్టిజగదీష్, రెడ్డికేశవ, బొమ్మిశెట్టి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత, క్రమశిక్షణకు ఎన్‌సీసీ పెద్దపీట



పరేడ్ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ విద్యార్థినులు

మదనపల్లె సిటీ : ఐక్యత, క్రమశిక్షణకు ఎన్‌సీసీ పెద్దపీట వేస్తోందని జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ఆర్మీ విభాగానికి చెందిన విద్యార్థినులకు పరేడ్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినులను డ్రిల్, మ్యాప్ రీడింగ్, వెపన్ ట్రైనింగ్, ఫీల్డ్ క్రాఫ్ అండ్ బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాల మీద ఫైవ్ ఆంధ్ర గర్ల్స్ బెటాలియన్ ఎన్‌సీసీ అధికారులు కుల్దీప్ సింగ్, బెటాలియన్ హవల్దార్ మేజర్ కర్నల్‌సింగ్‌లు శిక్షణ కల్పించారు. వారు మాట్లాడుతూ ఎన్‌సీసీకి సంబంధించిన వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయుటకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు దేవకమ్మ, ఈశ్వరమ్మ,విద్యార్థినులు పాల్గొన్నారు.

మదనపల్లెలో జాయలుక్కాస్ ఎగ్జిబిషన్ మేళా



జ్యువెలరీ షోలో ఆభరణాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : ప్రముఖ జ్యువెలరీ బ్రాండ్ జాయలుక్కాస్ పట్టణంలోని ఎస్‌జేఆర్ కల్యాణ మండపంలో ఎగ్జిబిషన్ మేళా ఏర్పాటుచేసింది. జనవరి 6,7,8 తేదీల్లో మూడురోజుల పాటు విస్తృత శ్రేణిలో వివిధ రకాల మోడల్స్, ఆకర్షణీయమైన ఆఫర్లతో జాయలుక్కాస్ ది బిగ్ జ్యువెలరీ షో నిర్వహిస్తున్నామని,మేనేజర్ శ్రీజేష్, పీఆర్‌ఓ జానకీరామ్, డైమండ్ ఇన్‌చార్జ్ చలపతి తెలిపారు. శనివారం జాయలుక్కాస్ ది బిగ్ జ్యువెలరీ షోను ఎమ్మెల్యే నవాజ్‌బాషా జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించారు. మేనేజర్ శ్రీజేష్ మాట్లాడుతూ... మదనపల్లె ది బిగ్ జ్యువెలరీ షోలో అన్ని గోల్డ్, డైమండ్ జ్యువెలరీ మేకింగ్ ఛార్జెస్‌పై 25శాతం ఫ్లాట్ తగ్గింపు ఉందన్నారు. పాత నగలను ఎక్స్ఛేంజ్ చేసుకునే సౌకర్యం ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తట్టిశ్రీనివాసులురెడ్డి, సదాశివరెడ్డి, ఇస్మాయిల్, సర్పంచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నాణ్యత, అభివృద్ధిపై అవగాహన



ర్యాలీగా వస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

కలకడ : జాతీయ నాణ్యత అభివృద్ధి, ఉపాధి అవకాశాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఐటి ఒకేషనల్ ట్రైనర్ విష్ణువర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులను కలకడ సచివాలయాన్ని సందర్శించి వారికి డిజిటల్ సేవలపై అవగాహన కల్పించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం, అత్యవస సేవలకు 100, 108, 104 సేవలు, వైఎస్సార్ తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, దిశ యాప్, ఆన్‌లైన్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుతున్నతీరు, అర్హత కలిగిన పేద ప్రజలకు దళారులతో పనిలేకుండా వారి సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా వారి ఖాతాలో ఎలా చేరుతుంది అనే అంశాన్ని డిజిటల్ పద్ధతిలో సచివాలయ సిబ్బంది తెలియజేశారు. సచివాలయంలో అందుతున్న సేవలు, జాతీయ నాణ్యత (స్కిల్‌డెవలప్‌మెంట్) ద్వారా యువతకు ఉపాధి, అవకాశాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముల్లంగ్‌షావల్లీ, సర్పంచ్ ప్యారీజాన్, డిజిటల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సిబ్బంది వాసంతి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

• బంగారు పతకాలు



ఆదిత్య ఇంజినిరింగ కళాశాల విద్యార్థిని ఎం. సాహిస్త ఖానమ్‌కు(మదనపల్లి) సివిల్ ఇంజినీరింగ్‌లో బంగారు పతకం అందజేస్తున్న గవర్నర్



అంబికా కిరణ్మయి, ఫుడ్ టెక్నాలజీ (కలికిరి)



బి. జయప్రకాష్, ఫుడ్ టెక్నాలజీ (కలికిరి)

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం- జేఎన్‌టీయూ(ఏ) 13వ స్నాతకోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. యూనివర్సిటీ ఆడిటోరియంలో కట్టుదిట్టమైన భద్రతా పర్యవేక్షణలో జరిగిన వేడుకలో యూనివర్సిటీ చాన్స్‌లర్/ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందించారు. – అనంతపురం